# AP October CA – 2019

¤ లైటెనింగ్ రిజిలియన్స్ (పిడుగుపాటు నష్టాన్ని తగ్గించే) పురస్కారానికి ఆంధ్రప్రదేశ్ ఎంపికైంది. పిడుగుపాటుపై ముందస్తు హెచ్చరికల్లో రాష్ట్రం అనుసరిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం, మరణాల తగ్గింపు అంశాలను పరిగణనలోకి తీసుకుని అవార్డుకు ఎంపిక చేసినట్లు లైటెనింగ్ రిజిలియంట్ ఇండియా క్యాంపెయిన్ కన్వీనర్ సంజయ్ శ్రీవాస్తవ తెలిపారు. 'పిడుగుల నుంచి రక్షణ, భద్రత' అనే అంశంపై నవంబరు 7, 8 తేదీల్లో దిల్లీలో జరిగే

సదస్సులో అవార్డు ప్రదానం చేయనున్నారు. - October - 31

¤ ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీసేలా పత్రికలు, టీవీ ఛానళ్లు నిరాధార వార్తలు ప్రచురించినా, ప్రసారం చేసినా కేసులు పెట్టాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. సామాజిక మాధ్యమాల్లో పెట్టే పోస్టులపైనా చర్యలు తీసుకోనుంది. ఆ వార్తలు, కథనాలు నిరాధారమైనవని భావిస్తే, సంబంధిత ప్రచురణకర్తలు, సంపాదకులపై కేసులు పెట్టే అధికారాన్ని ఆయా ప్రభుత్వ శాఖల కార్యదర్శులకే

కట్టబెట్టింది. ఈ మేరకు సమాచార, పౌర సంబంధాల శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. - October-30

¤ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్‌సీ) ఛైర్మన్‌గా ఉమ్మడి హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సి.వి.నాగార్జునరెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ఆయనతో ప్రమాణం చేయించారు. నాగార్జునరెడ్డి అయిదేళ్లు ఈ పదవిలో కొనసాగనున్నారు.

¤ ఆంధ్రప్రదేశ్‌లో 30 వన్‌ధన్ వికాస కేంద్రాలకు కేంద్ర గిరిజన వ్యవహారాలశాఖ అనుమతించింది. గిరిజన వ్యాపారవేత్తలను ప్రోత్సహించడం ఈ వన్‌ధన్ పథకం ఉద్దేశం. - October -30

¤ ప్రభుత్వ భవనాల నిర్మాణానికి 'బిల్డ్ ఏపీ' పేరుతో కొత్త పథకానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఎస్‌బీసీసీ సంస్థతో కలిసి ఈ కార్యక్రమాన్ని చేపట్టనుంది. మిషన్‌లో భాగంగా ప్రభుత్వ భూములు

గుర్తించి, భవన సముదాయాలు నిర్మించాలనేది ప్రభుత్వ ఉద్దేశం. బిల్డ్ ఏపీ మిషన్ డైరక్టర్‌గా ప్రవీణ్‌కుమార్‌ను నియమించింది. October - 29

¤ కృష్ణా జిల్లా గన్నవరం మండలం సూరంపల్లిలో రూ.50 కోట్లతో నిర్మించిన సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాస్టిక్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (సిపెట్) నూతన ప్రాంగణాన్ని కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి డి.వి. సదానంద గౌడ, ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంయుక్తంగా ప్రారంభించారు. October -24

¤ గర్భిణుల కోసం వైఎస్ఆర్ అమృతహస్తం, చిన్నారుల కోసం వైఎస్ఆర్ బాల సంజీవని పథకాలు ప్రవేశపెడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. తొలుత గిరిజన, సబ్‌ప్లాన్ ప్రాంతాల్లో పైలట్ ప్రాజెక్టు అమలు చేశాక మిగతా ప్రాంతాలకు విస్తరించేలా ప్రణాళిక రూపొందిస్తారు. దీని ప్రకారం గర్భవతులు, బాలింతలకు నెలకు రూ.1062 విలువైన ఆహారపదార్థాలు లభిస్తాయి. బాల సంజీవని పథకం కింద నెలకు రూ.600 విలువైన పౌష్టికాహారాన్ని 77

గిరిజన, సబ్‌ప్లాన్ మండలాల్లోని ఆరు నెలల నుంచి మూడేళ్లలోపు చిన్నారులకు అందజేయనున్నారు.

» వైఎస్ఆర్ నేతన్న నేస్తం పథకం కింద ప్రతి చేనేత కుటుంబానికి ఏటా రూ.24 వేల చొప్పున ఆర్థిక సాయం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు రూపొందించింది. డిసెంబరు 31 నుంచి ఈ పథకం అమలు చేయనున్నారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న చేనేత కార్మికులు ఈ పథకానికి అర్హులు. 75,243 మంది దీని ద్వారా లబ్ధి పొందుతారని అంచనా. October - 23

¤ క్యూఎస్ ఇండియా యూనివర్సిటీస్ ర్యాంకింగ్ - 2020లో ఆంధ్రప్రదేశ్ నుంచి అయిదు వర్సిటీలకు చోటు దక్కింది. శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీ (44), ఆంధ్ర విశ్వవిద్యాలయం (47), శ్రీకృష్ణదేవరాయ (66-70 మధ్య), జేఎన్‌టీయూ అనంతపురం (71-75), కేఎల్ యూనివర్సిటీ (81-85).

¤ మహిళల ఆత్మగౌరవానికి భంగం కలిగించేలా వ్యవహరించడం, వారిపై దాడులు లాంటి నేరాల్లో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే తొలిస్థానంలో నిలిచింది. జాతీయ నేర గణాంక సంస్థ తాజాగా విడుదల చేసిన

2017 సంవత్సర నేర నివేదిక ఈ అంశాలను వెల్లడించింది. అత్యధిక నేరాలు జరిగిన రాష్ట్రాల్లో ఏపీ పదోస్థానంలో నిలిచింది. October - 22

¤ ట్యాక్సీ డ్రైవర్లకు ఆర్థిక సాయం అందించేందుకు ఉద్దేశించిన 'వైఎస్ఆర్ వాహనమిత్ర' పథకాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పశ్చిమగోదావరి జిల్లా ఏలూరులో అక్టోబరు 4న ప్రారంభించారు. ఈ పథకం కింద ట్యాక్సీ డ్రైవర్లకు రూ.10 వేలు అందిస్తారు.October -4

¤ ఆంధ్రప్రదేశ్‌లో 1,254 గ్రామ, వార్డు సచివాలయాలు ప్రారంభమయ్యాయి. గ్రామీణ ప్రాంతాల్లో 1138, పట్టణాల్లో 116 సచివాలయాలు అందుబాటులోకి వచ్చాయి. మండలానికి, పురపాలక సంఘానికి ఒకటి చొప్పున మొదటి విడతగా వీటిని ప్రారంభించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తూర్పు గోదావరి జిల్లా కరపలో గ్రామ సచివాలయాన్ని లాంఛనంగా ప్రారంభించారు. October -2

¤ ఆంధ్రప్రదేశ్ రుణభారం 2020 మార్చి నాటికి రూ.3.41 లక్షల కోట్లకు చేరనుంది. ఏటా సగటున రూ.17 వేల కోట్లకు పైచిలుకు చొప్పున వచ్చే అయిదేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం రూ.89,994 కోట్ల రుణాలు తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. రాష్ట్రాల ఆర్థిక స్థితిగతులపై భారత రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) విడుదల చేసిన గణాంకాలు ఈ విషయాన్ని వెల్లడించాయి.

AP November CA – 2019

¤ రాష్ట్రంలో 12.7% కుటుంబాలు వంట కోసం ఇంకా కట్టెల పొయ్యి/ పంట వ్యర్థాలను ఉపయోగిస్తున్నట్లు జాతీయ 76వ నమూనా సర్వేలో వెల్లడైంది. గ్రామాల్లో ఈ సమస్య మరీ ఎక్కువగా (18.4%) ఉంది. దేశంలో కట్టెల పొయ్యి మీద వంట చేసే కుటుంబాలు 31.2%. ఎల్‌పీజీ వినియోగం ఆంధ్రప్రదేశ్‌లో 81.3% గా నమోదైంది. నవంబరు - 30

¤ ఆంధ్రప్రదేశ్‌లో 2.03 లక్షల హెక్టార్లలో ఖర్చులేని ప్రకృతిసాగు చేస్తున్నట్లు కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి నరేంద్రసింగ్ తోమర్ తెలిపారు. ఇందులో 5.23 లక్షలమంది రైతులు పాల్గొంటున్నట్లు వెల్లడించారు. దీనికోసం ఏపీ ప్రభుత్వం 2018-19లో రూ.337.22 కోట్లు ఇస్తే రూ.280 కోట్లు ఖర్చయ్యిందని, ఈ ఏడాది రూ.213 కోట్లు ఇచ్చిందని తెలిపారు. రాజ్యసభలో అడిగిన ప్రశ్నకు ఆయన ఈ మేరకు సమాధానమిచ్చారు.

» ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద 2019 ఖరీఫ్‌లో రైతుల దరఖాస్తుల సంఖ్య భారీగా పెరిగింది.

2016-17లో 17.76 లక్షలు, 2017-18లో 18.25 లక్షలు, 2018-19లో 22.62 లక్షలు ఉన్న రైతుల దరఖాస్తుల సంఖ్య 2019 ఖరీఫ్‌నాటికి 40.95 లక్షలకు చేరింది. ఈ విషయాన్ని కేంద్రమంత్రి నరేంద్రసింగ్ తోమర్ రాజ్యసభలో చెప్పారు.

¤ విజయవాడ సిద్దార్థ వైద్యకళాశాల స్థాయి పెంపునకు స్వాస్థ్ సురక్షా యోజన (ఎస్ఎస్‌వై) కింద రూ.109.12 కోట్లు, అనంతపురం ప్రభుత్వ వైద్యకళాశాల స్థాయి పెంపునకు రూ.120 కోట్లను కేంద్రం విడుదల చేసిందని కేంద్ర ఆరోగ్య శాఖ

సహాయ మంత్రి అశ్వినీకుమార్ చౌబే తెలిపారు. మంగళగిరి ఎయిమ్స్‌కు రూ.1618 కోట్లకు ఇప్పటివరకు రూ.496.79 కోట్లు, బీబీనగర్ ఎయిమ్స్‌కు రూ.1028 కోట్లకు రూ.5 కోట్లు విడుదల చేసినట్లు చెప్పారు.

¤ ఉపాధి హామీ పథకం కింద 2018-19లో ఆంధ్రప్రదేశ్ రూ.8,311.16 కోట్లు ఖర్చుచేసినట్లు కేంద్రమంత్రి నరేంద్రసింగ్ తోమర్ తెలిపారు. ఆ సంవత్సరం రాష్ట్రానికి విడుదల చేసిన రూ.6,714.58 కోట్లకంటే ఎక్కువ ఖర్చు పెట్టినట్లు చెప్పారు.

» ఈ ఖరీఫ్‌లో ధాన్యం సేకరణకు ఆంధ్రప్రదేశ్‌లో 1,122 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, నవంబరు 27 నాటికి 0.01 లక్షల టన్నులు సేకరించినట్లు కేంద్ర ఆహారం, వినియోగ వ్యవహారాలు, ప్రజాపంపిణీశాఖ సహాయమంత్రి దాన్వే రావ్‌సాహెబ్ దాదారావ్ తెలిపారు. తెలంగాణలో 2,544 కేంద్రాలు ఏర్పాటయ్యాయని, అందులో ఇంతవరకూ ఏమీ కొనలేదని చెప్పారు.

¤ కేంద్రం అమలుచేస్తున్న సార్వత్రిక ఆరోగ్యబీమా పథకం ఆయుష్మాన్ భారత్ కింద ఆంధ్రప్రదేశ్‌లో 1.44 కోట్ల కుటుంబాలు ఉన్నట్లు కేంద్ర

వైద్యఆరోగ్యశాఖ మంత్రి హర్షవర్ధన్ తెలిపారు. లబ్ధిపొందుతున్న అత్యధిక కుటుంబాల్లో తమిళనాడు (1.47 కోట్లు) తర్వాతి స్థానంలో ఏపీ ఉన్నట్లు చెప్పారు.

¤ నిర్భయ ఫండ్ కింద హోంశాఖ కోసం ఏపీకి రూ.20.85 కోట్లు ఇవ్వగా, రూ.8.14 కోట్లకు వినియోగ ధ్రువీకరణ పత్రాలు అందించినట్లు కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ లోక్‌సభలో చెప్పారు. మహిళా పోలీసు వాలంటీర్ స్కీంకు రూ.5.21 కోట్లు విడుదల చేస్తే రూ.75.82 లక్షలే ఉపయోగించినట్లు తెలిపారు.

## నవంబరు - 29

¤ కాపు, బలిజ, తెలగ, ఒంటరి, ఉపకులాలకు చెందిన, ఆర్థికంగా వెనుకబడిన మహిళల జీవన ప్రమాణాలు పెంచి, ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వైఎస్సార్ కాపు నేస్తం పేరుతో కొత్త పథకాన్ని ప్రకటించింది. ఈ పథకం కింద 45-60 ఏళ్ల మధ్య వయసు మహిళలకు ఏటా రూ.15 వేల చొప్పున అయిదేళ్లలో

రూ.75 వేలు అందిస్తారు. ఈ పథకం నిర్వహణకు ఏటా రూ.900 కోట్లు ఖర్చవుతుందని అంచనా. ఈ ఏడాది రూ.1,101 కోట్లు కేటాయించనున్నారు.

¤ వైఎస్ఆర్ వాహనమిత్ర పథకానికి రెండో విడత కింద దరఖాస్తు చేసుకున్న 65,054 డ్రైవర్లలో 62,637 మందిని లబ్ధిదారులుగా ఎంపిక చేసినట్లు రవాణాశాఖ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) తెలిపారు.

¤ ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పట్టణ) పథకం కింద కేంద్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 2.58 లక్షల ఇళ్లను మంజూరు చేసింది. ఒక్కో ఇంటికి కేంద్రం

రూ.1.50 లక్షలు రాయితీ అందిస్తుంది. ఇందుకోసం రూ.3,879 కోట్లు ఖర్చవుతుంది. వ్యక్తిగత ఇళ్ల నిర్మాణం కింద రాష్ట్రంలోని 28 పురపాలికల్లో 57,629 ఇళ్లు, 15 పట్టణాభివృద్ధి సంస్థల పరిధిలోని 122 నియోజకవర్గాల్లో 2,01,019 ఇళ్లు కేంద్రం మంజూరు చేసింది. నవంబరు - 27

¤ అవినీతిపై ప్రజల నుంచి ఫిర్యాదుల స్వీకరించేందుకు ప్రత్యేక కాల్ సెంటర్ నంబరు 14400ను ఏపీ రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి

తీసుకొచ్చింది. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో దీన్ని ప్రారంభించారు. నవంబరు - 25

¤ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తూర్పుగోదావరి జిల్లా ముమ్మిడివరం మండలం కొమానపల్లిలో 'వైఎస్ఆర్ మత్స్యకార భరోసా' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ పథకం కింద మత్స్యకారులకు వేట నిషేధ పరిహారాన్ని రూ.4 వేల నుంచి రూ.10 వేలకు పెంచారు. నవంబరు - 21

¤ గిరిజన సంక్షేమశాఖ, జీసీసీ, గురుకుల, ట్రైకార్, ఇంజినీరింగ్ తదితర విభాగాల్లో అవినీతి, అధికారుల అలసత్వాన్ని అరికట్టేందుకు ఉద్దేశించిన టోల్‌ఫ్రీ నంబరును ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమశాఖ మంత్రి పాముల పుష్పశ్రీవాణి పశ్చిమ గోదావరి జిల్లాలోని బూసరాజుపల్లిలో ఆవిష్కరించారు. ఇక్కడి గిరిజన గురుకుల బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆమె సమస్యలు ఎదుర్కొంటున్న విద్యార్థులు 1800 599 1111 నంబరుకు ఫోన్ చేయాలని సూచించారు.

¤ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒంగోలులోని పీవీఆర్ మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాలలో 'మన బడి నాడు - నేడు' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలలను మెరుగుపరచడానికి వచ్చే మూడేళ్లలో రూ.12,000 కోట్లు ఖర్చు చేస్తామని సీఎం జగన్ తెలిపారు.

**నవంబరు - 14**

¤ భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు, ఎ.పి.జె. అబ్దుల్ కలాం విద్యా

పురస్కార అవార్డుల ప్రదానోత్సవాలు విజయవాడలో జరిగాయి. వచ్చే ఏడాది నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెడతామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రకటించారు. తొలుత 1 నుంచి 6 తరగతుల వరకు, తర్వాత ఏటా ఒక తరగతి చొప్పున నాలుగేళ్లలో మొత్తం ఆంగ్ల మాధ్యమంలోకి మారుస్తామని వివరించారు.

**నవంబరు - 11**

¤ ఆంధ్రప్రదేశ్‌లో పలు అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు కోసం వివిధ వర్గాల నుంచి సాయాన్ని స్వీకరించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక వెబ్ పోర్టల్‌ను ప్రారంభించింది. “కనెక్ట్ టూ ఆంధ్ర" పేరిట రూపొందించిన ఈ వెబ్‌సైట్‌ను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆవిష్కరించారు. ప్రవాసాంధ్రులు, కార్పొరేట్ సంస్థలు, దాతలు, ఇతర సంస్థలు, వ్యక్తులు ఎవరైనా ఈ వెబ్‌సైట్ ద్వారా నవరత్నాలు, విద్యాసంస్థలు, వైద్యశాలల్లో నాడు-నేడు తదితర ప్రభుత్వ కార్యక్రమాలకు సాయం అందించవచ్చు.

**నవంబరు - 8**

¤ ఆంధ్రప్రదేశ్ తెలుగు అకాడమీ ఛైర్‌పర్సన్‌గా నందమూరి లక్ష్మీపార్వతిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

¤ వైఎస్సార్ జీవన సాఫల్య పురస్కారాలను ఏటా వందమందికి మించకుండా ప్రదానం చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. జనవరి 26, ఆగస్టు 15న రెండు దఫాలుగా అవార్డులు అందించనుంది. పురస్కార గ్రహీతలకు రూ.10లక్షల చొప్పున ఏడాదికి రూ.10కోట్లు నగదు బహుమతిగా ఇస్తారు. ఈ మేరకు ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ

చేసింది. వివిధ రంగాల్లో అద్భుత విజయాలు, అసాధారణ పనితీరు చూపేవారితోపాటు ప్రజాసేవలో విశిష్ట సేవలందించే వ్యక్తులకు అవార్డులు ఇస్తారు.

¤ ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలికి డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ పురస్కారం-2019 లభించింది. దిల్లీలో జరిగిన డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సదస్సులో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ డీజీ ఎస్.ఎన్.త్రిపాఠి చేతుల మీదుగా ఏపీ కాలుష్య నియంత్రణ మండలి ప్రతినిధి బృందం ఈ పురస్కారాన్ని అందుకుంది. నవంబరు - 6

¤ జగనన్న అమ్మఒడి పథకం అమలుకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 1-12 తరగతి వరకు ప్రభుత్వ, ప్రైవేటు ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, రెసిడెన్షియల్ స్కూల్స్, కళాశాలల్లో చదువుతున్న విద్యార్థుల తల్లులు ఈ పథకానికి అర్హులు. పిల్లల సంఖ్యతో సంబంధం లేకుండా తల్లి/గార్డియన్ కేంద్రంగా రూ.15వేలు చెల్లించనున్నారు. నవంబరు - 4

¤ ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ వేడుకలను విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించారు. గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్, సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పాల్గొన్నారు.

¤ ప్రధానమంత్రి ఆవాస్ యోజన (అర్బన్) కింద కేంద్ర మంజూరు, పర్యవేక్షణ కమిటీ ఆంధ్రప్రదేశ్‌కు 1,24,624 ఇళ్లను మంజూరు చేసింది. నవంబరు - 1

# AP December CA – 2019

¤ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ - ఎస్‌డీజీ) సాధనలో తెలంగాణ, తమిళనాడుతోపాటు ఆంధ్రప్రదేశ్ మూడోస్థానంలో నిలిచింది. కేరళ ప్రథమ స్థానంలో, హిమాచల్‌ప్రదేశ్ రెండోస్థానంలో ఉన్నాయి. నీతి ఆయోగ్ ఎస్‌డీజీ భారత సూచికలు - 2019 పేరుతో ఈ నివేదికను విడుదల చేసింది.

» 2030 నాటికి సాధించాల్సిన ప్రగతి పేరిట

ఐక్యరాజ్యసమితి ఈ లక్ష్యాలను రూపొందించింది. మన దేశం గల అయిదేళ్లుగా వీటిని సాధించడానికి కృషి చేస్తోంది.

» శుద్ధజలం, పారిశుధ్యం అంశాల్లో ఏపీ దేశంలోనే అగ్రస్థానంలో ఉంది. డిసెంబరు - 30

¤ 2018తో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో 2019లో నేరాలు 6 శాతం తగ్గాయి. సైబర్ నేరాలు, మోసాలు మాత్రం అధికమయ్యాయి. విశాఖపట్నం గ్రామీణం, రాజమహేంద్రవరం అర్బన్, చిత్తూరు జిల్లాల పరిధిలో గతేడాది కంటే నేరాల సంఖ్య పెరిగింది.

విజయనగరం, కడప, నెల్లూరు జిల్లాల్లో తగ్గాయి. 2019లో జరిగిన నేరాలకు సంబంధించిన వార్షిక నేర నివేదికను డీజీపీ గౌతమ్ సవాంగ్ విడుదల చేశారు. దీని ప్రకారం 2018లో మొత్తం 1,19,541 నేరాలు జరిగితే 2019లో 1,12,697 (వీటిలో 5,080 నేరాలు ఎన్నికలకు సంబంధించిన కేసులవి) నేరాలు నమోదయ్యాయి. 2018తో పోల్చితే ఈ ఏడాది రాష్ట్రంలో దోపిడీలు 18%, ఇళ్లల్లో చోరీలు 13% పెరిగాయి. బాలలపై లైంగిక వేధింపుల కేసులు (పోక్సో) పశ్చిమగోదావరి జిల్లాలో ఎక్కువగా నమోదయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా ఈ తరహా నేరాలు

10 శాతం పెరిగాయి. మానవ అక్రమ రవాణా కేసులూ 10 శాతం మేర ఎక్కువయ్యాయి. 2018లో జరిగిన సైబర్ నేరాలు 1414 కాగా 2019లో ఆ సంఖ్య 2165కు చేరింది. డిసెంబరు - 29

¤ ఆంధ్రప్రదేశ్‌లో అమ్మఒడి పథకం లబ్ధిదారుల తుది జాబితా సిద్ధమైంది. మొత్తం 41,46,844 మంది విద్యార్థుల తల్లులను అమ్మఒడి పథకానికి అర్హులుగా గుర్తించారు. 2020 జనవరి 9న వీరి

బ్యాంకు ఖాతాల్లో ఆర్థిక సాయాన్ని జమ చేయనున్నారు. రాష్ట్రంలో 1 నుంచి ఇంటర్ వరకు చదివే విద్యార్థుల సంఖ్య 81.7 లక్షలు. DEC - 28

¤ రాజధాని సహా రాష్ట్ర సమగ్రాభివృద్ధిపై జీఎస్‌రావు కమిటీ ఇచ్చిన నివేదికపై, బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ (బీసీజీ) త్వరలో ఇవ్వనున్న నివేదికపై అధ్యయనం

చేసేందుకు మంత్రులు, సీనియర్ ఐఏఎస్ అధికారులు, నిపుణులతో కూడిన ఉన్నతస్థాయి కమిటీని నియమించాలని ఏపీ మంత్రివర్గం తాజాగా నిర్ణయించింది. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన సమావేశమైన మంత్రివర్గం ఈ మేరకు

¤ ప్రపంచ తెలుగు రచయితల నాలుగో మహాసభలు విజయవాడలో ప్రారంభమయ్యాయి. మూడురోజులపాటు జరుగుతాయి.

¤ ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పట్టణ) కింద కేంద్రం తాజాగా 3.70 లక్షల ఇళ్లను రాష్ట్రానికి మంజూరు చేసిందని గృహనిర్మాణ శాఖ మంత్రి

శ్రీరంగనాథరాజు తెలిపారు. ఇందులో 1.28 లక్షల గృహాలు పురపాలక సంఘాలకు, 2.41 లక్షల గృహాలు పట్టణాభివృద్ధి సంస్థలకు మంజూరుచేసినట్లు వివరించారు. వీటి నిర్మాణానికి రూ.10,545 కోట్లు ఖర్చవుతుంది. ఇందులో కేంద్రవాటా రూ.5,553 కోట్లు. రాష్ట్రం వాటా రూ.2,495 కోట్లు. గత ఆరునెలల్లో రాష్ట్రానికి 7.53 లక్షల ఇళ్లను కేంద్రం మంజూరుచేసింది. డిసెంబరు - 27

## రాష్ట్రీయం (ఆంధ్రప్రదేశ్)

* కడప జిల్లా జమ్మలమడుగు మండలం

సున్నపురాళ్లపల్లి -పెద్దదండ్లూరు గ్రామాల మధ్యలో రూ.15 వేల కోట్ల పెట్టుబడి అంచనాతో నిరించనున్న సమీకృత ఉక్కు కర్మాగారానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. దువ్వూరు మండలం నేలటూరు వద్ద కుందునదిపై జోలదరాశి ప్రాజెక్టు నిర్మాణానికి కూడా ఆయన శంకుస్థాపన చేశారు. డిసెంబరు - 23

¤ రాష్ట్రంలో ఉచిత పంటల బీమాను అమలు చేయాలని నిర్ణయించిన ప్రభుత్వం ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ సాధారణ బీమా సంస్థకు సంబంధించిన విధివిధానాలను తాజాగా విడుదల చేసింది. పంటల బీమా, పరిహారం చెల్లింపు అంశాలను ఈ సంస్థే నిర్వహిస్తుంది. పంటల బీమాకు సంబంధించి రైతులు ఏ ఏజెన్సీకి ప్రీమియం చెల్లించనవసరం లేదు. పంట నష్టపోయినప్పుడు సంబంధిత రైతుల బ్యాంకు (ఆధార్ అనుసంధానిత) ఖాతాల్లోకి రాష్ట్ర ప్రభుత్వమే పరిహారం జమ చేస్తుంది. రూ.101

కోట్లతో ఆంధ్రప్రదేశ్ సాధారణ బీమా సంస్థను ఏర్పాటు చేయనున్నారు. డిసెంబరు - 22

¤ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనంతపురం జిల్లా ధర్మవరంలో వైఎస్సార్ నేతన్న నేస్తం పథకాన్ని ప్రారంభించారు. 81,783 చేనేత కుటుంబాలకు 196 కోట్ల ఆర్థిక సాయం అందిస్తామని సీఎం ఈ సందర్భంగా ప్రకటించారు. మగ్గం ఉన్న ప్రతి చేనేత కుటుంబానికి ఏడాదికి రూ.24 వేల చొప్పున అయిదేళ్లలో రూ.1.2 లక్షలు చెల్లించడం ఈ పథకం ఉద్దేశం. డిసెంబరు - 21

¤ విశ్రాంత ఐఏఎస్ అధికారి జీఎస్‌రావు ఆధ్వర్యంలోని నిపుణుల కమిటీ ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధిపై ముఖ్యమంత్రి జగన్‌కు తుది నివేదిక సమర్పించింది. లెజిస్లేటివ్ (శాసన) రాజధాని అమరావతిలో, ఎగ్జిక్యూటివ్ (కార్యనిర్వాహక) రాజధాని విశాఖపట్నంలో, జ్యుడీషియల్ (న్యాయ) రాజధాని కర్నూలులో ఏర్పాటు చేయాలని సిఫారసు చేసింది. పరిపాలన సౌలభ్యం కోసం రాష్ట్రంలోని 13 జిల్లాలను నాలుగు ప్రాంతాలుగా విభజించి, ప్రాంతీయ కమిషనరేట్లు

ఏర్పాటుచేసి అక్కడినుంచి పాలన సాగించాలని సూచించింది.

## కమిటీ సూచించిన కమిషనరేట్లు:

» ఉత్తర కోస్తా: శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం

» మధ్య కోస్తా: తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా

» దక్షిణ కోస్తా: గుంటూరు, ప్రకాశం, నెల్లూరు

» రాయలసీమ: కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరు డిసెంబరు - 20

# రాష్ట్రీయం (ఆంధ్రప్రదేశ్)

¤ నెల్లూరులోని సుళ్లూరుపేట కేంద్రంగా రాష్ట్ర ప్రభుత్వం 2020 జనవరి 3, 4, 5 తేదీల్లో పక్షుల పండుగ (ఫ్లెమింగో ఫెస్టివల్)ను నిర్వహించనుంది. దీనికి సంబంధించిన పోస్టర్‌ను సీఎం జగన్ విజయవాడలో ఆవిష్కరించారు. డిసెంబరు - 17

¤ ఆంధ్రప్రదేశ్‌లో 14.9 శాతం మందికే ఇంటి ఆవరణలో తాగునీటి సౌకర్యం ఉందని 76వ జాతీయ నమూనా సర్వే పేర్కొంది. గ్రామీణ ప్రాంతాల్లో 9.9 శాతం మందికి, పట్టణ ప్రాంతాల్లో 24.8 శాతం మందికి తాగునీటి సదుపాయం ఉందని వెల్లడించింది. రాష్ట్రంలో 29.8 శాతం మంది తాగునీటి కోసం డబ్బా నీళ్లపైనే ఆధారపడుతున్నారు.

» రాష్ట్రంలో ఇప్పటికీ 1.5 శాతం మంది ప్రజలు తాగునీటి అవసరాల కోసం 1.5 కి.మీ. కన్నా ఎక్కువ దూరం వెళ్లాల్సిన పరిస్థితి.

» భూగర్భ జలాలనే తాగునీటి కోసం వాడుతున్నారు తప్పితే వాననీటిని సంరక్షించి, వాడేవారు లేరు. డిసెంబరు - 14

¤ ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో పేర్కొన్న అంశాల అమలుకు రెవెన్యూ లోటు భర్తీ, మిగిలిన నిధులతో సహా ఇప్పటివరకు రూ.33,923.01 కోట్లు విడుదల చేసినట్లు కేంద్ర హోం శాఖ సహాయమంత్రి నిత్యానందరాయ్ రాజ్యసభలో వెల్లడించారు. బుందేల్‌ఖండ్, కేబీకే ప్యాకేజీలను పరిశీలించిన తర్వాతే నీతి ఆయోగ్ ఆంధ్రప్రదేశ్‌లోని ఏడు

వెనుకబడిన జిల్లాలకు రూ.2,100కోట్ల ఆర్థిక సాయం అందించాలని సిఫారసు చేసిందని తెలిపారు. సభ్యుల లిఖితపూర్వక ప్రశ్నలకు ఆయన ఈ మేరకు సమాధానమిచ్చారు.

¤ మహిళలు, చిన్నారులపై అత్యాచారం లాంటి నేరాలకు పాల్పడిన వారికి ఉరిశిక్ష విధించేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'ఆంధ్రప్రదేశ్ దిశ యాక్ట్' పేరుతో రాష్ట్రంలో ఒక కొత్త చట్టం తీసుకురానుంది. ఈ తరహా కేసుల్లో 21 రోజుల్లోనే తీర్పు చెప్పేలా నిబంధనలు పొందుపర్చనున్నారు. ఆంధ్రప్రదేశ్ క్రిమినల్ లా (సవరణ) చట్టంతో పాటు (దీన్నే ఏపీ

దిశ యాక్ట్‌గా వ్యవహరించనున్నారు), మహిళలు, పిల్లలపై తీవ్రమైన నేరాల విచారణకు ప్రత్యేక కోర్టుల ఏర్పాటు చట్టాలను కొత్తగా తీసుకురావాలని ముఖ్యమంత్రి జగన్ అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశం నిర్ణయించింది.

» కొత్త చట్టాల ప్రకారం.. నేరం జరిగిన వారం రోజుల్లోనే దర్యాప్తు, 14 రోజుల్లో విచారణ పూర్తి చేస్తారు.

» నేరాన్ని నిర్ధారించే ఆధారాలున్నప్పుడు (కన్‌క్లూజివ్ ఎవిడెన్స్) 21 రోజుల్లోనే తీర్పు చెబుతారు. ప్రస్తుతం ఇలాంటి నేరాలకు విచారణ

గడువు నాలుగు నెలలుగా ఉంది. దాన్ని 21 రోజులకు కుదించనున్నారు. మహిళలు, చిన్నారులపై నేరాల విచారణకు ప్రతి జిల్లాలో ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేస్తారు. అత్యాచారం, సామూహిక అత్యాచారం, యాసిడ్ దాడులు, వేధింపులు, లైంగిక వేధింపులు, సామాజిక మాధ్యమాల ద్వారా మహిళల్ని వేధించడం, వారిని కించపరిచేలా పోస్టులు పెట్టడం, చిన్నారులపై లైంగిక దాడులు వంటి నేరాల్ని ఈ కోర్టుల్లో విచారిస్తారు.

» సామాజిక మాధ్యమాల్లో మహిళల్ని కించపరిచేలా, వారి గౌరవానికి భంగం కలిగించేలా

పోస్టలు పెడితే ఇండియన్ పీనల్ కోడ్ సెక్షన్ 354 (ఇ) కింద శిక్షలు విధించేలా బిల్లులో నిబంధనలు పొందుపరచనున్నారు. మొదటిసారి తప్పు చేస్తే రెండేళ్లు, రెండోసారి తప్పు చేస్తే నాలుగేళ్లు జైలు శిక్ష విధిస్తారు.

» పిల్లలపై లైంగిక నేరాలకు పాల్పడితే ఐపీసీ 354 (ఎఫ్) సెక్షన్ కింద 10 నుంచి 14 సంవత్సరాలు జైలు శిక్ష నుంచి, జీవిత ఖైదు వరకు విధించేలా నిబంధన పొందుపరుస్తున్నారు. ఇప్పటి వరకు అలాంటి నేరాలకు పోక్సో చట్టం కింద మూడు నుంచి అయిదేళ్ల వరకూ జైలు శిక్ష విధిస్తున్నారు. కొత్త

చట్టంలో ఈ శిక్షను పెంచుతున్నారు. డిసెంబరు - 14

¤ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిఘా విభాగం అధిపతిగా 2000 బ్యాచ్‌కి చెందిన ఐపీఎస్ అధికారి మనీష్‌కుమార్ సిన్హాను నియమించింది. ఆయన ఐజీ హోదా అధికారి. ప్రస్తుతం నిఘా విభాగం అదనపు డీజీగా కుమార్ విశ్వజిత్ పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. డిసెంబరు - 4

¤ 'డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య ఆసరా' పేరిట శస్త్రచికిత్స అనంతరం రోగులకు రోజుకు రూ.225 చొప్పున గరిష్ఠంగా నెలకు రూ. 5 వేల వరకు అందించే పథకాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గుంటూరులో ప్రారంభించారు. DEC – 2

## AP January CA – 2019

¤ మహిళలపై నేరాలను నియంత్రించే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ రాష్ట్రవ్యాప్తంగా 'మహిళా మిత్ర'కు శ్రీకారం చుట్టింది. స్వచ్ఛంద సేవాసంస్థలు,

బోధన రంగంలో అనుభవమున్నవారు, మహిళలు, బాలల సమస్యలపై అవగాహన ఉన్నవారితో ప్రతీ పోలీసుస్టేషన్ పరిధిలోని గ్రామాలు, వార్డుల్లో మహిళా మిత్ర కమిటీలను ఏర్పాటు చేయనున్నారు. పోలీసుస్టేషన్ స్థాయిలో కానిస్టేబుళ్లు, జిల్లా స్థాయిలో డీఎస్పీ స్థాయి అధికారిణి, రాష్ట్ర స్థాయిలో మహిళా రక్షణ అదనపు ఎస్పీ వీరిని సమన్వయపరుస్తారు. డీజీపీ గౌతమ్‌సవాంగ్ ఆలోచనల నుంచి ఈ కార్యక్రమం రూపుదిద్దుకుంది. విజయవాడలో ప్రయోగాత్మకంగా అమలైన దీన్ని ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా అన్ని యూనిట్లలో అమలు

చేయనున్నారు.

¤ ఏపీ రాష్ట్ర న్యాయాధికారుల తొలి సదస్సును ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు, రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి వచ్చిన సుమారు 530 మంది న్యాయాధికారులు పాల్గొన్నారు.హైకోర్టు సీజే జస్టిస్ జేకే మహేశ్వరి సదస్సును ప్రారంభించారు.

¤ ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పథకం పేరును 'జగనన్న గోరుముద్ద'గా మార్చారు. విద్యార్థులకు 6 రోజులు విభిన్న రకాల ఆహార పదార్థాలను అందించేలా తీర్చిదిద్దిన ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారు. దీనికోసం ఏటా అదనంగా రూ.344 కోట్లు ఖర్చు చేస్తామని తెలిపారు. - జనవరి - 21

¤ ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఏపీసీఆర్‌డీఏ) చట్టం-2014ను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసింది. ఆ స్థానంలో అమరావతి

మెట్రోపాలిటన్ ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఏఎంఆర్‌డీఏ)ను ప్రవేశపెట్టింది. ఏపీసీఆర్‌డీఏ అధికారాలు, కార్యకలాపాలు, విధులు అన్నీ ఏఎంఆర్‌డీఏకు సంక్రమిస్తాయని ఏపీసీఆర్‌డీఏ రద్దు బిల్లులో వెల్లడించింది. సీఆర్‌డీఏ జారీచేసిన బాండ్లు, తీసుకున్న రుణాలు, ఇచ్చిన హామీలన్నీ ఏఎంఆర్‌డీఏకు బదిలీ అవుతాయని, ఏపీ రాజధాని నగర భూసమీకరణ పథకంతో సహా ప్లాట్ల అభివృద్ధి ఏఎంఆర్‌డీఏ పరిధిలోకి వస్తుందని పేర్కొంది. ప్రాష్ట్ర మంత్రి బొత్స సత్యనారాయణ ప్రవేశపెట్టిన ఈ బిల్లును శాసనసభ మూజువాణి ఓటుతో

ఆమోదించింది.

**బిల్లులోని ముఖ్యాంశాలు:**

» రైతులకు కౌలు (యాన్యుటీ) 10 ఏళ్ల వరకు ఇవ్వాలని గతంలో నిర్ణయించగా, ప్రస్తుతం దాన్ని 15 ఏళ్లకు పెంచారు.

» భూమి లేని ప్రతి పేద కుటుంబానికీ నెలకు రూ.5వేల చొప్పున ఇవ్వనున్నారు.

¤ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధి, పాలన వికేంద్రీకరణే లక్ష్యంగా 3 రాజధానులను, జోన్లవారీగా ప్రణాళికాభివృద్ధి బోర్డులను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి

సంబంధించిన బిల్లును ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి శాసనసభలో ప్రవేశపెట్టగా, సభ మూజువాణి ఓటుతో దాన్ని ఆమోదించింది. - జనవరి - 20

¤ ఆంధ్రప్రదేశ్‌లో 615 ప్రాథమిక పాఠశాలలు, 47 గ్రామీణ ఆరోగ్య కేంద్రాల అభివృద్ధికి నాబార్డు నుంచి రూ.1,048 కోట్ల రుణం మంజూరైంది. సమగ్ర శిక్ష అభియాన్ కింద 510 ప్రాథమిక పాఠశాలలు, గిరిజనాభివృద్ధి, వెనకబడిన తరగతుల సంక్షేమం, సాంఘిక సంక్షేమశాఖల పరిధిలోని 105

రెసిడెన్షియల్ పాఠశాలల్లో మౌలిక సౌకర్యాల కల్పనకు రూ.515.07 కోట్లు కేటాయించారు. ప్రస్తుతం ఉన్న 43 ఆరోగ్య కేంద్రాల్లో మౌలిక సౌకర్యాల కల్పన, 4 కొత్త గ్రామీణ ఆరోగ్య కేంద్రాల నిర్మాణానికి రూ.533.76 కోట్ల రుణం మంజూరు చేసినట్లు నాబార్డు సీజీఎం ఎస్.సెల్వరాజ్ తెలిపారు.

- జనవరి - 17

¤ 'జగనన్న అమ్మ ఒడి' పథకాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్తూరులో లాంఛనంగా ప్రారంభించారు. దాదాపు 43 లక్షల మంది తల్లుల

ఖాతాలకు రూ.6,456 కోట్లను జమ చేయనున్నట్లు ప్రకటించారు. ఈ పథకం కింద ఒక్కో తల్లి ఖాతాలో రూ.15వేల నగదు జమ చేస్తామని, ఒకటో తరగతి నుంచి ఇంటర్ వరకు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న 82 లక్షల మందికిపైగా విద్యార్థులకు లబ్ధి చేకూరుతుందని వివరించారు. - **జనవరి - 9**

¤ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా సుళ్లూరుపేటలో ఫ్లెమింగో ఫెస్టివల్ (పక్షుల పండుగ) ప్రారంభమైంది (మూడు రోజులపాటు జరుగుతుంది).

¤ 31వ విజయవాడ పుస్తక మహోత్సవాన్ని గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ విజయవాడ స్వరాజ్ మైదానంలో ప్రారంభించారు. (10 రోజులు జరగనుంది).

¤ బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ (బీసీజీ) ఆంధ్రప్రదేశ్ రాజధానిపై తన నివేదికను ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డికి సమర్పించింది. ప్రజలకు పరిపాలనను చేరువ చేసేందుకు ఆరు శాటిలైట్ కమిషనరేట్లు ఏర్పాటు చేయాలని సిఫారసు చేసింది. అన్ని ప్రాంతాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు, రాజధాని నిర్మాణ వ్యయాన్ని

తగ్గించేందుకు, విస్తరణ రాజధాని నమూనాను (డిస్ట్రిబ్యూటెడ్ కేపిటల్ మోడల్‌ని) అనుసరించాలని పేర్కొంది. 1937 నాటి శ్రీబాగ్ ఒప్పందం సహా, వివిధ చారిత్రక హామీలనూ, ఇతర అంశాల్ని దృష్టిలో పెట్టుకుని ఈ సిఫారసులు చేస్తున్నట్లు తెలిపింది. ఆప్షన్-1 ప్రకారం విశాఖలోను, అమరావతిలోను రాజధానిని విస్తరిస్తే నిర్మాణాలకు రూ.4,645 కోట్లు, ఆప్షన్-2 ప్రకారం విశాఖలోనే అన్నీ ఏర్పాటు చేస్తే నిర్మాణాలకు రూ.2,500 కోట్ల నుంచి రూ.3,500 కోట్లు ఖర్చవుతుందని తెలిపింది.

» బోస్టన్ కన్సల్టింగ్ గ్రూపును 1963లో బ్రూస్

హెండర్‌సన్ స్థాపించారు. ప్రపంచవ్యాప్తంగా 50 దేశాల్లోని 90 నగరాల్లో ఈ సంస్థ కార్యాలయాలున్నాయి. 18,500 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. అమెరికాలోని బోస్టన్ కేంద్రంగా ఈ సంస్థ పనిచేస్తోంది. - **జనవరి - 3**

¤ 2017-18లో ఆహారధాన్యాల ఉత్పాదనలో కోటి టన్నుల కంటే అత్యధిక ఉత్పాదన సాధించిన రాష్ట్రాల విభాగంలో ఆంధ్రప్రదేశ్ కిసాన్ కర్మణ్య పురస్కారం గెలుచుకుంది. - **జనవరి - 2**

¤ రాష్ట్ర ప్రభుత్వం దిశ చట్టం అమలు కోసం రూ.87 కోట్లు కేటాయించింది. మహిళలు, బాలలపై జరిగే క్రూరమైన లైంగిక నేరాల సత్వర విచారణకు వీలుగా ప్రతి జిల్లాలోనూ ప్రత్యేక న్యాయస్థానాల ఏర్పాటు, రాష్ట్రంలోని మహిళా పోలీసుస్టేషన్ల ఉన్నతీకరణ, ఫోరెన్సిక్ ప్రయోగశాలల బలోపేతం, దిశ కాల్‌సెంటర్, దిశ యాప్‌ల కోసం ఈ నిధులను ఉపయోగిస్తారు. - **జనవరి - 1**

**AP February CA – 2019**

## ¤ ఏపీఎస్ఆర్టీసీకి 'స్మార్ట్ మొబిలిటీ ప్రాజెక్టు' అవార్డు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ 'బెస్ట్ స్మార్ట్ మొబిలిటీ ప్రాజెక్టు' పురస్కారాన్ని దక్కించుకుంది. స్మార్ట్ సిటీ ఎంపవరింగ్ ఇండియా పురస్కారాల్లో భాగంగా 2019 సంవత్సరానికి గాను 'వాహనాన్ని గుర్తించి ప్రయాణికులకు సమాచారం ఇచ్చే వ్యవస్థ' విభాగంలో ఈ పురస్కారానికి ఎంపికైంది. పోటీల్లో 10 ఆర్టీసీ సంస్థలు పాల్గొన్నాయి.

» ఈ విభాగంలో కేఎస్ఆర్టీసీకి ద్వితీయ స్థానం లభించింది. దిల్లీలో కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల

శాఖ మంత్రి హరిదీప్ సింగ్ పూరీ ఈ అవార్డులను అందించారు. - ఫిబ్రవరి - 28

¤ ఏపీ కస్టమ్స్ అండ్ సెంట్రల్ ట్యాక్స్ ప్రధాన కమిషనర్‌గా నరేశ్

ఆంధ్రప్రదేశ్ కస్టమ్స్ అండ్ సెంట్రల్ ట్యాక్స్ ప్రధాన కమిషనర్‌గా నరేశ్ పెనుమాక పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇంతవరకు ఈయన భువనేశ్వర్ జోన్ కస్టమ్స్ అండ్ సెంట్రల్ టాక్స్ ప్రధాన కమిషనర్‌తో

పాటు విశాఖపట్నం జోన్ అదనపు బాధ్యతలు నిర్వహించారు. ఆయన 1987 బ్యాచ్‌కు చెందిన ఐఆర్ఎస్ అధికారి. - ఫిబ్రవరి - 27



## ¤ ఏపీకార్ల్ సీఈఓగా శ్రీనివాసరావు

ఏపీ కార్ల్(సెంటర్ ఫర్ అడ్వాన్స్డ్ రీసెర్చ్ ఆఫ్ లైవ్‌స్టాక్) ముఖ్య కార్యనిర్వహణాధికారిగా పశుసంవర్ధకశాఖ డైరెక్టర్ ఎం.శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఈ మేరకు పశుసంవర్ధక, మత్స్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనం

మాలకొండయ్య ఉత్తర్వులు జారీ చేశారు. - ఫిబ్రవరి - 25

¤ జగనన్న వసతి దీవెన

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి జగనన్న వసతి దీవెన కార్యక్రమాన్ని విజయనగరంలో ప్రారంభించారు. విద్యార్థుల వసతి, భోజన ఖర్చుల నిమిత్తం.. డిగ్రీ, పీజీ విద్యార్థులకు ఏడాదికి రూ.20, ఐటీఐ వారికి రూ.10 వేలు, పాలిటెక్నిక్ విద్యార్థులకు రూ.15 వేల చొప్పున

# ప్రభుత్వం రెండు విడతల్లో డబ్బులను అందించనుంది. - ఫిబ్రవరి - 24

## ¤ పోషణ్ అభియాన్ అమలులో ఆంధ్రప్రదేశ్‌కు మొదటి స్థానం

పిల్లల జీవన చక్రంలోని తొలి వెయ్యిరోజుల్లో వారికి సంపూర్ణ పౌష్టికాహారం అందించేందుకు కేంద్రం ప్రవేశపెట్టిన 'పోషణ్ అభియాన్' కార్యక్రమం నిర్వహణలో 2016-18కాలానికి ఆంధ్రప్రదేశ్.. దేశంలోనే అగ్రస్థానంలో నిలిచినట్లు నీతి ఆయోగ్ వెల్లడించింది.

» పిల్లలు, గర్భిణులు, పాలిచ్చే తల్లుల్లో పౌష్టికాహార లోపం కనిపించకుండా చూడటానికి కేంద్ర మహిళా, శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని సమీకృత శిశు అభివృద్ధి పథకం కింద ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని సమగ్రంగా అమలుచేసిన పెద్ద రాష్ట్రాల జాబితాలో ఏపీ తొలిస్థానంలో నిలవగా, చిన్న రాష్ట్రాల్లో మిజోరాం ఈ గౌరవాన్ని దక్కించుకొంది.

# AP March CA – 2020

## ¤ ఏపీలో ప్రభుత్వం ఇచ్చే స్థలాల అమ్మకంపై నిషేధం

'పేదలందరికీ ఇళ్లు' కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చే స్థలాన్ని లబ్ధిదారు ఐదేళ్ల తర్వాత అమ్ముకోవడాన్ని ప్రభుత్వం నిషేధించింది. లబ్ధిదారు ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో

ఇల్లు నిర్మించుకున్న ఐదేళ్ల తర్వాత బదలాయించుకునేందుకు అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. - మార్చి - 30

¤ శ్రీశైలం కుడిగట్టు జల విద్యుత్తు కేంద్రం నుంచి 1,339 మి.యూ. విద్యుత్తు ఉత్పత్తి

శ్రీశైలం కుడిగట్టు జల విద్యుత్తు కేంద్రం 2019-2020 వార్షిక సంవత్సరానికి 1,338.718 మి.యూ. విద్యుదుత్పత్తి సాధించింది. ఇందుకోసం శ్రీశైలం జలాశయం నుంచి 233.7358 టీఎంసీల

నీటిని వినియోగించారు.

» 2020 మార్చిలో 43.500 మి.యూ విద్యుత్తు ఉత్పత్తి చేశారు.

**¤ ఏపీలో కొత్తగా డిజిటల్ కార్పొరేషన్ ఏర్పాటు**

రాష్ట్ర డిజిటల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీడీసీ) సంస్థను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటివరకు ఉన్న రాష్ట్ర కంటెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ పునర్నిర్మాణంలో భాగంగా పేరు మార్పు చేసింది. రాష్ట్రంలో డిజిటల్ కార్యకలాపాల పర్యవేక్షణ కోసం దీన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొంది.

## ¤ వైద్యారోగ్య శాఖ కమిషనర్‌గా భాస్కర్

రాష్ట్ర వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్‌గా 2004 బ్యాచ్ ఐఏఎస్ అధికారి కాటంనేని భాస్కర్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. దీంతోపాటు జాతీయ ఆరోగ్య మిషన్ డైరెక్టర్‌గా, గోదావరి, కృష్ణా కాలువల ప్రక్షాళన కార్యక్రమం డైరెక్టర్‌గానూ ఆయనకు పూర్తి అదనపు బాధ్యతలను అప్పగించింది.

» ప్రస్తుతం ఆయన శాప్ ఎండీగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆ స్థానం నుంచి బదిలీ చేసి కొత్త బాధ్యతలు అప్పగించింది. పర్యాటక శాఖ ఎండీ,

సీఈవో ప్రవీణ్‌కుమార్‌కు శాప్ ఎండీగా పూర్తి అదనపు బాధ్యతలను కల్పించారు.

¤ ఏపీ ఎస్ఎల్‌బీసీ కన్వీనర్‌గా యూనియన్ బ్యాంకు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ (ఏపీ ఎస్ఎల్‌బీసీ) కన్వీనర్‌గా ఆంధ్రా బ్యాంకు స్థానంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(యూబీఐ)ను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతిపాదించింది.

» ఆంధ్రా బ్యాంకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో విలీనం అవుతున్నందున ఈ మార్పు

అవసరమైంది. 'లీడ్ బ్యాంకు స్కీమ్' కింద ఎస్ఎల్బీసీ విధానం మనదేశంలో అమల్లోకి వచ్చింది.

» రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి ఒక ఆర్థిక సంవత్సరంలో ఎంత మేరకు ఏవిధంగా రుణాలు, ప్రభుత్వ పథకాలకు మద్దతు, అందరికీ బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి తీసుకురావడం (ఫైనాన్షియల్ ఇంక్లూజన్)... వంటి అంశాల్లో సంబంధిత రాష్ట్ర ప్రభుత్వ సూచనల ప్రకారం ఒక ప్రణాళిక రూపొందించి, దానిని ఎస్ఎల్బీసీ అమలు చేస్తుంది.

» ఇదేవిధంగా కర్ణాటక రాష్ట్ర ఎస్ఎల్‌బీసీ బాధ్యతలను సిండికేట్ బ్యాంకు నుంచి కెనరా బ్యాంకునకు మారతాయి. దిల్లీ, పశ్చిమ బెంగాల్, త్రిపుర రాష్ట్రాల్లోనూ ఈ మార్పులు జరిగాయి.మార్చి - 30

¤ జాతీయ సంస్కృత వర్సిటీగా విద్యాపీఠం

తిరుపతిలోని రాష్ట్రీయ సంస్కృత విద్యాపీఠం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంగా ఉన్నతీకరిస్తూ కేంద్రం ప్రభుత్వం గెజిట్ విడుదల చేసిం - మార్చి - 29

## ¤ రూ.70,994.98 కోట్లతో ఓటాన్ అకౌంట్ బడ్జెట్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2020-21 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్, మే, జూన్ నెలల ద్రవ్య వినిమయానికి వీలుగా రూ.70,994.98 కోట్ల మొత్తానికి ఓటాన్ అకౌంట్ బడ్జెట్ సిద్ధం చేసింది. ఇందుకోసం ఆర్డినెన్సు జారీకి రాష్ట్ర మంత్రిమండలి తీర్మానం చేసింది. గవర్నర్ ఆమోదంతో ఆర్డినెన్సు జారీ కానుంది.

» 2020-21 ఆర్థిక సంవత్సరంలో తొలి మూడు నెలల కాలానికి అంచనా వ్యయం రూ.62,328.54

కోట్లుగా పేర్కొన్నారు. (దీన్ని ఓటు చేయాల్సిన మొత్తంగా వ్యవహరిస్తారు). గవర్నర్, న్యాయమూర్తులు, శాసన సభాపతి, ఉపసభాపతి వంటి రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్న వారి జీతాలు తదితరాల కోసం ఖర్చు చేసే ఛార్జ్‌డ్ మొత్తాన్ని రూ.8,666.44 కోట్లుగా వెల్లడించారు. రెండింటికీ కలిపి రూ.70,994.98 కోట్లకు ఆర్డినెన్సు జారీ చేసేలా మంత్రిమండలి ఆమోదం తెలియజేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 213(1) ప్రకారం ఈ ఆర్డినెన్సు జారీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. - మార్చి - 27

¤ ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శిగా ఐఆర్ఎస్ అధికారి సాధు నరసింహారెడ్డి

రాష్ట్ర ఆర్థికశాఖ ప్రత్యేక కార్యదర్శిగా ఐఆర్ఎస్ అధికారి సాధు నరసింహారెడ్డిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వాణిజ్య పన్నులశాఖ కమిషనర్ కార్యాలయంలో ప్రత్యేక కమిషనర్‌గాను అదనపు బాధ్యతలు అప్పగించింది.

- మార్చి - 26

## ¤ తెలుగు రాష్ట్రాల పన్నుల వాటా

**అయిదేళ్లలో కేంద్రం పన్నుల వాటా రూపంలో ఆంధ్రప్రదేశ్‌కు రూ.1,38,530.64 కోట్లు, తెలంగాణకు రూ.78,440.74 కోట్లు కేటాయించిందని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి అనురాగ్ ఠాకూర్ తెలిపారు.**

**» గ్రాంట్ల కింద ఆంధ్రప్రదేశ్‌కు రూ.37,346.39 కోట్లు, తెలంగాణకు రూ.11,361.52 కోట్లు ఇచ్చినట్లు పేర్కొన్నారు. - మార్చి - 23**

## ¤ ప్రభుత్వం కట్టించే ఇళ్ల కాలనీలకు వైఎస్సార్ జగనన్న కాలనీలుగా పేరు ఖరారు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి.. ఇళ్లు కట్టించే కాలనీలకు వైఎస్సార్ జగనన్న కాలనీలు అని పేరు ఖరారు చేసింది.

» ఈ మేరకు రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి వి.ఉషారాణి జీవో జారీ చేశారు. 'నవరత్నాలు - పేదలందరికీ ఇళ్లు' కింద పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో 25 లక్షల మందికి ఇళ్ల స్థల పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. - మార్చి - 20

# ¤ కరోనాను జీవ విపత్తుగా ప్రకటించిన ఏపీ ప్రభుత్వం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కరోనా(కోవిడ్-19)ను జీవ విపత్తు (బయోలాజికల్ డిజాస్టర్)గా ప్రకటించింది. రాష్ట్ర విపత్తు స్పందన (ఎస్‌డీఆర్ఎఫ్) నిధులతో ఈ వ్యాధి నిరోధ, నియంత్రణ, నివారణకు తీసుకోవాల్సిన చర్యలను నిర్దేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. - మార్చి -19

## ¤ సైన్స్ సిటీ సీఈవోగా జయరామిరెడ్డి

రాష్ట్ర సైన్స్ సిటీ సీఈవోగా కేఎల్ విశ్వవిద్యాలయం లెక్కల విభాగం ఆచార్యులు జయరామిరెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. ఆయనకు నెలకు రూ.2.5 లక్షల వేతనాన్ని చెల్లించాలని నిర్ణయించింది. రెండేళ్లపాటు ఆయన పదవిలో కొనసాగుతారు. - మార్చి - 18

## ¤ అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి

అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పూలమాల వేసి నివాళర్పించారు.

¤ ఏడీసీఎల్ ఎండీగా సుమిత్‌కుమార్

రాష్ట్ర విమానాశ్రయాల అభివృద్ధి సంస్థ లిమిటెడ్(ఏపీఏడీసీఎల్) ఎండీగా సుమిత్‌కుమార్‌కు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన ప్రస్తుతం ఏపీ ఫైబర్‌నెట్ లిమిటెడ్ ఎండీగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

¤ పోర్టుల ఎస్‌పీవీకి కె.వి.వి.సత్యనారాయణ డైరెక్టర్

మచిలీపట్నం, రామాయపట్నం పోర్టులను

ఫాస్ట్‌ట్రాక్‌లో పూర్తి చేసేందుకు ఏర్పాటైన ప్రత్యేక వాహన నౌక(ఎస్‌పీవీ)కు కె.వి.వి.సత్యనారాయణను డైరెక్టర్‌గా నియమిస్తూ ఆర్థికశాఖ ఉత్తర్వులు ఇచ్చింది.

¤ పర్యాటకాభివృద్ధి సంస్థ ఛైర్మన్‌గా అశ్వనీ లోహానీ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ (ఏపీటీడీసీ) ఛైర్మన్‌గా అశ్వనీ లోహానీని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఏడాదిపాటు ఈ పదవిలో ఉంటారు. ఆయనకు కేబినెట్ హోదాను కూడా కల్పిస్తూ ఆదేశాలిచ్చింది. ఆయన గతంలో రైల్వేబోర్డు ఛైర్మన్‌గా, ఎయిర్ ఇండియా, ఇండియన్ టూరిజం

డెవలప్‌మెంట్ బోర్డులకు సీఎండీగా పని చేశారు. - మార్చి - 16

¤ శుభ్రతలో గన్నవరం విమానాశ్రయానికి మూడో స్థానం

అత్యంత శుభ్రమైన, సురక్షితమైన విమానాశ్రయంగా గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం దేశంలోనే మూడో స్థానం కైవసం చేసుకుంది. హైదరాబాద్‌లో నిర్వహించిన వింగ్స్ 2020 ప్లీనరీ సెషన్‌లో విమానాశ్రయం డైరెక్టరు గిరి మధుసూదనరావు కేంద్ర

పౌర విమానయాన శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీ నుంచి అవార్డు అందుకున్నారు. - మార్చి - 14

¤ ఏపీలో ఏకగ్రీవ పంచాయతీలకు నజరానా పెంపు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిర్వహిస్తున్న స్థానిక ఎన్నికల్లో సర్పంచ్, వార్డు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకుంటే అలాంటి పంచాయతీలకు ఇచ్చే నజరానాను పెంచుతూ పంచాయతీరాజ్‌శాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది ఉత్తర్వులు జారీచేసింది. ఈ నజరానాను జనాభా ప్రాతిపదికన నాలుగు విభాగాలుగా విభజించారు.

» 2 వేల జనాభాకంటే తక్కువ ఉన్న గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమైతే రూ.5 లక్షలు, 2-5 వేల లోపు జనాభా ఉంటే రూ.10 లక్షలు, 5-10 వేల లోపు ఉంటే రూ.15 లక్షలు, 10 వేల కంటే ఎక్కువ జనాభా ఉన్న గ్రామ పంచాయతీలకు రూ.20 లక్షల నజరానా ఇవ్వనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

» గతంలో 15వేల జనాభా కంటే తక్కువ ఉన్న గ్రామ పంచాయతీలకు రూ.7 లక్షలు, 15 వేల కంటే ఎక్కువ జనాభా కలిగిన వాటికి రూ.20 లక్షలు నజరానా ఇచ్చేవారు.

## ¤ కిలిమంజారో పర్వతం అధిరోహించిన సురేశ్

ఆఫ్రికా ఖండంలోని ఎత్తయిన కిలిమంజారో పర్వతాన్ని కర్నూలు జిల్లా తుగ్గలి మండలం రోళ్లపాడు తండాకు చెందిన సురేశ్‌నాయక్ అధిరోహించాడు. ఆయన దాతల సాయంతో హైదరాబాద్‌లో పర్వతారోహణ శిక్షణ తీసుకొని కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించి తన లక్ష్యాన్ని సాధించాడు. - మార్చి - 12

## ¤ ఏపీ జెన్‌కో ఛైర్మన్‌గా సాయిప్రసాద్

ఏపీ జెన్‌కో ఛైర్మన్‌గా సాయిప్రసాద్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే రాష్ట్ర

సౌర విద్యుత్తు కార్పొరేషన్ లిమిటెడ్(ఏపీఎస్పీసీఎల్) సీఎండీగా ఆయన వ్యవహరిస్తున్నారు.

» శ్రీకాంత్ స్థానంలో ప్రభుత్వం ఆయన్ను నియమించింది. - మార్చి - 11

¤ రాష్ట్ర ఫైనాన్షియల్ సర్వీసెస్ కార్పొరేషన్ ఏర్పాటు

రాష్ట్రంలో సమ్మిళిత, సుస్థిర ఆర్థికాభివృద్ధి సాధించేలా ప్రగతికారక వ్యూహాలు అమలు చేసేందుకు ప్రత్యేకంగా ఫైనాన్షియల్ సర్వీసెస్ కార్పొరేషన్ లిమిటెడ్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ మేరకు

ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.ఎస్.రావత్ ఉత్తర్వులు జారీ చేశారు.

¤ ఏపీలో కొత్తగా మూడు అదనపు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పోస్టులు

ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల పదోన్నతులు పొందిన అధికారుల హోదాకు తగ్గట్టు 3 అదనపు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పోస్టులను రాష్ట్ర ప్రభుత్వం సృష్టించింది.

» దాని ప్రకారం వైద్యారోగ్య శాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్న డా.కేఎస్ జవహర్‌రెడ్డి, నైపుణ్యాభివృద్ధి-శిక్షణ శాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్న జి.అనంతరాము,

పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్న కె.ప్రవీణ్‌కుమార్‌లు ఇకపై ప్రత్యేక ప్రధాన కార్యదర్శుల హోదాలో అదే పోస్టుల్లో కొనసాగనున్నారు. - మార్చి - 6

¤ సీఐఐ ఏపీ ఛాప్టర్ నూతన అధ్యక్షుడిగా రామకృష్ణ

సీఐఐ ఏపీ ఛాప్టర్ నూతన అధ్యక్షుడిగా ఎఫ్‌ట్రానిక్స్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ దాసరి రామకృష్ణ ఎన్నికయ్యారు. వైస్ ఛైర్మన్‌గా విజయనగరం గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ ఎగ్జిక్యూటివ్

ఛైర్మన్ తిరుపతిరాజును ఎన్నుకున్నారు. - మార్చి - 4

¤ కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ పేరు మార్పు

'కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ' పేరును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.. 'కార్మిక, కర్మాగారాలు, బాయిలర్లు, బీమా వైద్య సేవల శాఖ'గా మారుస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

» ఇటీవల నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నేపథ్యంలో కార్మిక శాఖలోని కొన్ని

విభాగాలను బదిలీ చేశారు. దీంతో ఆయా విభాగాలను తొలగించి కార్మిక శాఖకు పేరు మారుస్తూ ప్రభుత్వం తాజా ఉత్తర్వులిచ్చింది. - మార్చి - 3

**¤ ఏపీ సీఎం సలహాదారుగా సుభాష్ చంద్ర గార్గ్**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సలహాదారుడిగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి సుభాష్ చంద్ర గార్గ్‌ను ఏపీ ప్రభుత్వం నియమించింది. రెండేళ్ల పాటు ఈయన ఈ పదవిలో కొనసాగనున్నారు.

» సుభాష్ రాజస్తాన్ కేడర్-1983 ఐఏఎస్ అధికారి.

**కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శిగా, ఆర్థిక వ్యవహారాల కార్యదర్శిగా సేవలందించడంతో పాటు ప్రపంచ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గానూ ఈయన వ్యవహరించారు. ఆర్బీఐ సెంట్రల్ బోర్డు, సెబీలో సభ్యునిగా కొనసాగారు. - మార్చి - 1**

**AP APRIL CA – 2020**

## ¤ మంత్రి గౌతమ్‌రెడ్డికి పెట్టుబడులు, మౌలిక వసతుల శాఖ కేటాయింపు

రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యశాఖ మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డికి ప్రభుత్వం కొత్తగా మౌలిక వసతులు, పెట్టుబడుల శాఖను కేటాయించింది.

» ప్రస్తుతం ముఖ్యమంత్రి జగన్ పర్యవేక్షణలో ఉన్న ఈ శాఖను గౌతమ్‌రెడ్డికి బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. - ఏప్రిల్ - 30

## ¤ 'జగనన్న విద్యాదీవెన' పథకం ప్రారంభం

'జగనన్న విద్యాదీవెన' పథకాన్ని ఆంధ్రప్రదేశ్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో ప్రారంభించారు. దాదాపు 12 లక్షల మంది విద్యార్థులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందనున్నారు.

» ఇందుకోసం 2018-19, 2019-20 విద్యాసంవత్సరాలకు సంబంధించి రూ.4 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ప్రభుత్వం విడుదల చేసింది. - ఏప్రిల్ - 28

¤ అమరావతి మెట్రో రైల్ కార్పొరేషన్ (ఏఎంఆర్‌సీ) పేరు మార్పు

» అమరావతి మెట్రో రైల్ కార్పొరేషన్ (ఏఎంఆర్‌సీ) పేరును ఆంధ్రప్రదేశ్ మెట్రో రైల్ కార్పొరేషన్ (ఏపీఎంఆర్‌సీ)గా మార్చుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ కార్యదర్శి శ్యామలరావు ఈ మేరకు జీవో విడుదల చేశారు. - ఏప్రిల్ - 27

¤ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థినుల ఏకరూప దుస్తుల రంగులు మార్పు

2021 నుంచి ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థినుల ఏకరూప దుస్తుల రంగులు మారనున్నాయి.

» ఇప్పటి వరకు నీలం, ముదురు నీలం రంగులు

ఇస్తుండగా.. ఈసారి విద్యార్థినులకు గులాబీ రంగు ఏకరూప దుస్తులు పంపిణీ చేయనున్నారు. - ఏప్రిల్ - 26

¤ స్వీయ అభ్యసనకు యాప్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల స్వీయ అభ్యాసన కోసం పాఠశాల విద్యాశాఖ 'అభ్యాస' యాప్‌ను ప్రారంభించింది. దీన్ని విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ సచివాలయంలో ఆవిష్కరించారు. ఈ-పాఠ్యాంశాలు, సామర్థ్య మదింపు ఇందులో ఉన్నాయి. - ఏప్రిల్ - 23

## ¤ తెలుగు రాష్ట్రాలకు నలుగురు న్యాయమూర్తులు: సుప్రీం సిఫార్సు

తెలుగు రాష్ట్రాలకు నలుగురు న్యాయమూర్తులను నియమించాలంటూ కేంద్రానికి సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసింది. ఆంధ్రప్రదేశ్‌కు ముగ్గురు, తెలంగాణకు ఒకరిని కేటాయించింది.



» న్యాయవాదులు బొప్పుడి కృష్ణమోహన్, కె.సురేష్‌రెడ్డి, కె.లలిత కుమారి అలియాస్ లలితలను ఏపీ హైకోర్టుకు, తెలంగాణ హైకోర్టుకు న్యాయవాది

బి.విజయసేన్‌రెడ్డిని న్యాయమూర్తులుగా నియమించాలంటూ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎస్ఏ బోబ్డే, జస్టిస్ ఎన్వీ రమణ, జస్టిస్ అరుణ్‌కుమార్ మిశ్ర, జస్టిస్ రోహింటన్ ఫాలీ నారీమన్, జస్టిస్ ఆర్.భానుమతిలతో కూడిన కొలీజియం సిఫార్సు చేసింది.

**(ఆంధ్రప్రదేశ్)**

**¤ ఏపీ సముద్ర బోర్డు ఛైర్మన్‌గా శ్రీధర్‌రెడ్డి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సముద్ర బోర్డు ఛైర్మన్‌గా విశాఖలోని మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ సీఈవో గాడి శ్రీధర్‌రెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

చేసింది. మూడేళ్లు ఆయన ఈ పదవిలో ఉంటారు. - ఏప్రిల్ - 20

¤ ఏపీఐటీఏ వ్యూహాత్మక సలహాదారు నియామకం

ఏపీ ఐటీ అకాడమీ (ఏపీఐటీఏ) వ్యూహాత్మక సలహాదారుగా వి.సునీల్‌కుమార్‌రెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. - ఏప్రిల్ - 18

¤ రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ప్రసాద్

ఐఏఎస్ అధికారి జె.ఎస్.వెంకటేశ్వర ప్రసాద్‌ను రెవెన్యూశాఖ(దేవాదాయ) ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా

ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీలం సాహ్ని ఉత్తర్వులు జారీ చేశారు. - ఏప్రిల్ - 17

¤ షార్ నియంత్రణాధికారిగా శ్రీనివాసులురెడ్డి

నెల్లూరు జిల్లాలోని శ్రీహరికోటలో ఉన్న భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రమైన సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ (షార్) నియంత్రణాధికారి(కంట్రోలర్)గా ఎం.శ్రీనివాసులురెడ్డిని నియమిస్తూ బెంగళూరులోని ఇస్రో కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. - ఏప్రిల్ - 14

## ¤ డాక్టర్ వైఎస్ఆర్ టెలీమెడిసిన్‌ను ప్రారంభించిన సీఎం జగన్

కోవిడ్ -19 నియంత్రణ చర్యల్లో భాగంగా డాక్టర్ వైఎస్ఆర్ టెలిమెడిసిన్ కార్యక్రమాన్ని సీఎం జగన్ ప్రారంభించారు.

» ఇందుకోసం ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నంబర్ 14410 ఏర్పాటు చేశారు. కరోనా లక్షణాలున్న వారు రోజూ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల మధ్య ఫోన్ చేసి వైద్య సేవలు పొందవచ్చు. - ఏప్రిల్ - 13

## ¤ ఏపీ ఎన్నికల సంఘం కొత్త కమిషనర్‌గా జస్టిస్ కనగరాజ్

రాష్ట్ర ఎన్నికల సంఘం కొత్త కమిషనర్‌గా జస్టిస్ వి.కనగరాజ్ బాధ్యతలు స్వీకరించారు.

» ఈయన మద్రాసు హైకోర్టు న్యాయమూర్తిగా 1997 ఫిబ్రవరి 24 నుంచి తొమ్మిదేళ్లపాటు సేవలందించి పదవీ విరమణ చేశారు. సుప్రీంకోర్టులో సీనియర్ న్యాయవాదిగా ప్రాక్టీసు చేస్తున్నారు.- ఏప్రిల్ -11



## ¤ ఆంధ్రప్రదేశ్‌లో పంచాయతీరాజ్ చట్టానికి సవరణ తెస్తూ ఆర్డినెన్స్

పంచాయతీరాజ్ చట్టంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నియామకానికి సంబంధించిన సెక్షన్ 200ని పూర్తిగా మార్చేస్తూ ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పదవీకాలాన్ని ప్రభుత్వం ఐదేళ్ల నుంచి మూడేళ్లకు కుదించింది.

» ఇప్పటివరకు కమిషనర్‌గా ఉన్న రమేశ్‌కుమార్ పదవీకాలం ముగిసినట్లు ప్రభుత్వం ప్రకటించింది.

### ప్రభుత్వం చేసిన సవరణలు....

» రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా ఇకపై హైకోర్టు మాజీ

న్యాయమూర్తినే నియమించాలి.

» మూడేళ్లు ఎన్నికల కమిషనర్‌గా పనిచేసిన వారిని, మరో మూడేళ్ల కాలానికి రెండోసారి ఆ పదవిలో నియమించే వెసులుబాటు కల్పించింది. ఏ వ్యక్తీ ఆరేళ్లకు మించి ఆ పదవిలో ఉండేందుకు వీల్లేదని తెలిపింది. రెండోసారి అవకాశం కల్పించడం ఇది వరకు లేదు.

## ¤ ఏపీడీసీకి ఛైర్మన్, వైస్‌ఛైర్మన్ల నియామకం

ఏపీ డిజిటల్ కార్పొరేషన్ లిమిటెడ్(ఏపీడీసీ) ఛైర్మన్‌గా పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ

ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని ప్రభుత్వం నియమించింది.

» వైస్‌ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా(వీసీఎండీగా) ఐడ్రీమ్స్ యూట్యూబ్ ఛానల్ అధినేత చిన్న వాసుదేవరెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. - ఏప్రిల్ - 10

¤ వైఎస్సార్ నిర్మాణ్ ఆవిష్కరించిన సీఎం

వైఎస్సార్ నిర్మాణ్, ఏపీ ఇండస్ట్రీస్ కోవిడ్-19 రెస్పాన్స్ పోర్టల్లను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆవిష్కరించారు.

**వైఎస్సార్ నిర్మాణ్ :** పోలవరం నిర్మాణ పనులు, ప్రభుత్వ గృహ, వివిధ ప్రభుత్వ శాఖల పరిధిలో జరిగే నిర్మాణాల్లో ఏ పనికి ఎంత సిమెంటు కావాలో ఈ యాప్ ద్వారా ఇండెంట్ పెట్టుకోవచ్చు. సీఎంఎఫ్ఎస్‌కు ఈ పోర్టల్‌ను అనుసంధానం చేయడం ద్వారా సరఫరాదార్లకు ఎలాంటి ఆలస్యం లేకుండా చెల్లింపులు జరుగుతాయి.

**ఏపీ ఇండస్ట్రీస్ కోవిడ్-19 :** రాష్ట్రంలోని చిన్న, సూక్ష్మ తరహా పరిశ్రమలు, సరఫరాదారులు, వైద్య పరికరాలు, మాస్కులు, శానిటైజర్లు, పడకలు, రోల్స్ తదితర సామగ్రి అమ్మేవారు, కొనేవారు ఇందులో

నమోదు చేసుకోవాలి. అంతా ఒకే వేదికపైకి రావడం ద్వారా అవసరమైన సామగ్రి సులభంగా కొనుక్కునే వీలుంటుంది.

¤ వీఆర్‌డీఎల్‌ల ఇన్‌ఛార్జిగా డా. మల్లికార్జున

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైరస్ రిసెర్చ్ అండ్ డయాగ్నస్టిక్ ల్యాబొరేటరీ(వీఆర్‌డీఎల్)లకు ఇన్‌ఛార్జిగా ఆరోగ్యశ్రీ ట్రస్టు సీఈవో డాక్టర్ ఎ.మల్లికార్జునను నియమిస్తూ వైద్యారోగ్యశాఖ ఉత్తర్వులు జారీచేసింది.

» ఈయనతోపాటు కొవిడ్-19 ప్రత్యేక అధికారి

# సునీల్‌కుమార్ వీఆర్‌డీఎల్ వ్యవహారాలను పర్యవేక్షిస్తారు. - ఏప్రిల్ - 9

## ¤ ఏపీకి నాబార్డు రుణం రూ.27,992 కోట్లు

వివిధ రంగాల కింద ఆంధ్రప్రదేశ్‌కు గత ఆర్థిక సంవత్సరం(2019-20)లో రూ.27,992 కోట్ల రుణం అందించినట్లు నాబార్డు చీఫ్ జనరల్ మేనేజర్ (సీజీఎం) ఎస్.సెల్వరాజ్ తెలిపారు.

» 2018-19 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 41% అధికంగా రుణం విడుదల చేసినట్లు ఆయన వివరించారు.

» చింతలపూడి ఎత్తిపోతల పథకం ద్వారా కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాల్లో తాగు, సాగునీటికి రూ.1,931 కోట్లు, ధాన్యం సేకరణ కోసం పౌర సరఫరాల సంస్థకు రూ.4,030 కోట్లను రుణంగా విడుదల చేశామన్నారు.

» పంట రుణాలు, దీర్ఘకాలిక రుణాలుగా వివిధ బ్యాంకులకు రీఫైనాన్స్ రూపంలో రూ.20,515 కోట్ల మొత్తాన్ని అందించామన్నారు. - ఏప్రిల్ - 2

## ¤ ఇంటి స్థలం ధర రూపాయి

దారిద్ర్య రేఖకు దిగువన ఉండి..తెల్ల రేషన్‌కార్డు కలిగిన వారికి మాత్రమే ఉచిత నివాస స్థలాలను కేటాయిస్తామని రెవెన్యూ శాఖ వెల్లడించింది. పేదలకు ఇచ్చే స్థలం ధరను రూపాయిగా నిర్ణయించింది.

## ¤ ఏపీ నుంచి 9 శాతం తగ్గిన జీఎస్టీ వసూళ్లు

2019 మార్చితో పోలిస్తే ఈ సంవత్సరం మార్చిలో ఆంధ్రప్రదేశ్ నుంచి జీఎస్టీ వసూళ్లు 2 శాతం తగ్గినట్లు

**కేంద్ర ఆర్థిక శాఖ తెలిపింది. - 2019 మార్చిలో జీఎస్టీ రూపంలో రూ. 2589 కోట్లు వ సూలు కాగా.. ఈ మార్చిలో రూ. 2548 కోట్లు వసూలయ్యాయి. - ఏప్రిల్ - 1**

**-**

# AP May CA – 2020

## ¤ ఏపీ ఆప్కో ఎండీగా బి.ఆర్.అంబేడ్కర్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత సహకార సంఘం (ఆప్కో) వైస్‌ఛైర్మన్, ఎండీగా ఐఏఎస్ అధికారి బి.ఆర్.అంబేడ్కర్‌ని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఆయన పార్వతీపురం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిగా పనిచేస్తున్నారు. చేనేత, జౌళిశాఖ డైరెక్టర్‌గా ఆయనకు పూర్తి అదనపు బాధ్యతలు ప్రభుత్వం అప్పగించింది.

» విజయనగరం జిల్లా సంయుక్త కలెక్టర్ (గ్రామ, వార్డు సచివాలయాలు, అభివృద్ధి) ఆర్.మహేష్‌కుమార్‌కి ఐటీడీఏ ఇన్‌ఛార్జి పీవో బాధ్యతలు అప్పగించింది. మే - 28

¤ రెరా ఎంపిక కమిటీ ఛైర్మన్‌గా హైకోర్టు చీఫ్ జస్టిస్

ఆంధ్రప్రదేశ్‌లో స్థిరాస్తి వ్యాపార నియంత్రణ సంస్థ(రెరా)లో ఇకపై నియమించే పాలకవర్గ, అప్పిలేట్ ట్రైబ్యునల్ ఛైర్మన్, సభ్యులకు సంబంధించి విధివిధానాలను ప్రభుత్వం ప్రకటించింది.

» ఎంపిక కమిటీ ఛైర్మన్‌గా హైకోర్టు ప్రధాన

న్యాయమూర్తి జస్టిస్ జితేంద్రకుమార్ మహేశ్వరి, సభ్యులుగా పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ కార్యదర్శి, న్యాయశాఖ కార్యదర్శి వ్యవహరించనున్నారు. ఈ మేరకు పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

» ఇప్పటికే నియమించిన రెరా ఛైర్మన్, డైరెక్టర్లు ప్రస్తుతం కొనసాగుతున్నారు. అప్పీలేట్ ట్రైబ్యునల్ ఛైర్మన్‌ను కూడా ఇటీవల నియమించారు. ట్రైబ్యునల్‌లో మరో ముగ్గురు సభ్యులను ఎంపిక చేయాల్సి ఉంది. మే - 26

## ¤ ఏపీలో కరోనా సేవలకు మైత్రీ రోబో

విజయవాడ కొవిడ్-19 ఆసుపత్రిలో రోగులకు సేవలు చేసేందుకు మైత్రీ రోబోను రూపొందించారు. దీన్ని సర్క్యూట్ గ్రిడ్ ఎలక్ట్రానిక్స్, హర్ష అకాడమీ సంయుక్తంగా తయారుచేశాయి. రోబోను కృష్ణా జిల్లా కలెక్టర్ ఇంతియాజ్‌కు సంస్థ ప్రతినిధులు అందజేశారు.

» ఐసోలేషన్ వార్డులో చికిత్స పొందుతున్న కరోనా బాధితులకు మందులు, ఆహారం అందించడం వంటి సేవల కోసం దీన్ని తయారుచేశారు.

» ఇది వైఫై టెక్నాలజీతో పని చేస్తుంది. 20 అడుగుల

దూరం నుంచి మొబైల్ ఫోను ద్వారా ఆపరేట్ చేస్తూ కరోనా బాధితులకు సేవలందిస్తుంది. - మే - 24

## ¤ ఏపీకి విదేశీ పెట్టుబడుల ఆకర్షణకు టాస్క్‌ఫోర్స్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విదేశీ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

» టాస్క్‌ఫోర్స్ ఛైర్మన్‌గా పరిశ్రమల శాఖ మంత్రి గౌతమ్‌రెడ్డి, వైస్ ఛైర్మన్‌గా పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల్ వళవన్, సభ్యులుగా ఆదిత్యనాథ్ దాస్, ఎస్.ఎస్.రావత్, గోపాలకృష్ణ

ద్వివేది, నాగులాపల్లి శ్రీకాంత్, కోన శశిధర్ వ్యవహరిస్తారు. సమన్వయకర్తగా పరిశ్రమల శాఖ డైరెక్టర్ సుబ్రమణ్యం ఉంటారు.

» కరోనా ప్రభావంతో చైనాలో పెట్టుబడులకు పలు దేశాలు ముందుకు రావడంలేదు. అనువైన ప్రాంతాల కోసం ఆయా దేశాలు ప్రయత్నిస్తున్నాయి. వీటిని దృష్టిలో ఉంచుకుని విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు టాస్క్‌ఫోర్స్ వేదికగా పనిచేస్తుందని ప్రభుత్వం పేర్కొంది. - మే - 21

## ¤ ఏపీ హైకోర్టు ఏఎస్‌జీగా హరినాథ్

ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో కేంద్రప్రభుత్వం తరఫున వాదనలు వినిపించేందుకు సహాయ సొలిసిటర్ జనరల్ (ఏఎస్‌జీ)గా ఎస్.హరినాథ్ నియమితులయ్యారు. ఈ పదవిలో ఆయన మూడేళ్లు ఉంటారు.

» హరినాథ్ 2015లో ఎస్ఐఏకు ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులయ్యారు. - **మే - 20**

## ¤ ప్రవాసాంధ్ర తెలుగు వ్యవహారాల ఉప సలహాదారుగా చంద్రహాసరెడ్డి

ప్రవాసాంధ్ర తెలుగు వ్యవహారాల ఉప సలహాదారుగా

కడప జిల్లాకు చెందిన పెద్దమల్లు చంద్రహాసరెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన రెండేళ్లపాటు ఆ పదవిలో ఉంటారు. - మే - 15

¤ ఏపీ డీసీసీబీ, ఆర్‌ఆర్‌బీలకు నాబార్డు రూ.2,500 కోట్ల రుణం

కరోనా నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లోని జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు(డీసీసీబీ), ప్రాంతీయ గ్రామీణబ్యాంకు(ఆర్‌ఆర్‌బీ)లకు జాతీయ వ్యవసాయ గ్రామీణాభివృద్ధి బ్యాంకు (నాబార్డు) రూ.2,500 కోట్ల

రుణం మంజూరు చేసింది.

» అర్హులైన రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా రుణాలిచ్చేందుకు ఈ నిధులు కేటాయించినట్లు నాబార్డు ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ కార్యాలయ సీజీఎం సెల్వరాజ్ తెలిపారు. 13 డీసీసీబీలకు రూ.1,300 కోట్లు, 4 ఆర్ఆర్బీలకు రూ.1,200 కోట్లు కేటాయించినట్లు ఆయన వెల్లడించారు. - మే - 14

## ¤ ఏపీలో లోకాయుక్తకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తితో సమాన హోదా

ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త జస్టిస్ పి.లక్ష్మణరెడ్డికి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తితో సమాన హోదా కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. - May -13

¤ ఎస్ఈబీ కమిషనర్‌గా వినీత్ బ్రిజిలాల్

ఇసుక, మద్యం అక్రమ రవాణా నియంత్రణ కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో(ఎస్ఈబీ) కమిషనర్‌గా వినీత్ బ్రిజిలాల్‌ను ప్రభుత్వం నియమించింది. ఐజీ స్థాయి అధికారిగా ఉన్న ఆయన ప్రస్తుతం ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం

డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు.

» కొత్తగా ఏర్పాటైన ఈ శాఖకు ఎక్స్ అఫీషియో ముఖ్య కార్యదర్శిగా డీజీపీ (పోలీసు దళాల అధిపతి) వ్యవహరిస్తారని ప్రభుత్వం పేర్కొంది. - May – 12

¤ రెవెన్యూలోటు కింద ఏపీకి రూ.491 కోట్లు విడుదల చేసిన కేంద్రం

15వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు రెవెన్యూ లోటు కింద కేంద్ర ఆర్థికశాఖ ఆంధ్రప్రదేశ్‌కు రూ.491.41 కోట్లు విడుదల చేసింది. దేశంలోని 13 రాష్ట్రాలకు కలిపి రూ.6,157 కోట్లు విడుదల

చేయగా..అందులో ఏపీకి రూ.491.41 కోట్లు దక్కింది.

» కేంద్ర పన్నుల్లో వాటా పంచిన తర్వాత.. రాష్ట్రాలకు ఏర్పడిన రెవెన్యూ లోటును భర్తీచేయడానికి ఈ మొత్తాన్ని విడుదల చేసింది.

## ¤ ఏపీలో ప్రొబేషనరీ ఐఏఎస్‌లకు మేజిస్ట్రేట్ అధికారాలు

ఆంధ్రప్రదేశ్‌లో 2019 బ్యాచ్‌కు చెందిన పదిమంది ప్రొబేషనరీ ఐఏఎస్ అధికారులకు ప్రత్యేక ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ అధికారాలు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం వీరంతా వివిధ

జిల్లాల్లో అసిస్టెంట్ కలెక్టర్లుగా పనిచేస్తున్నారు. May – 11

¤ ఏపీ హైగ్రేడ్ స్టీల్స్ ఎండీగా షణ్మోహన్

ప్రకాశం జిల్లా సంయుక్త కలెక్టర్ సగిలి షణ్మోహన్‌ను ఏపీ హైగ్రేడ్ స్టీల్స్ లిమిటెడ్ ఎండీగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీఐఐసీ ఎక్స్‌అఫీషియో కార్యనిర్వహక డైరెక్టర్‌గా కూడా ఆయన వ్యవహరిస్తారు. - May – 10

## ¤ ఏపీలో సిట్ ప్రధాన న్యాయ సలహాదారు హోదా మార్పు

ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వ హయాంలో అమలుచేసిన విధానాలపై దర్యాప్తు చేస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందానికి (సిట్) ప్రధాన న్యాయ సలహాదారుగా వ్యవహరిస్తున్న ఇనకొల్లు వేంకటేశ్వర్లు హోదాలో ప్రభుత్వం మార్పుచేసింది.

» సిట్ తరఫున ఆయన కోర్టులో వాదనలు కూడా వినిపించనున్నారు దీంతో ఆయన హోదాను

'రిటెయినర్ అడ్వొకేట్ (చీఫ్ లీగల్ అడ్వైజర్)'గా మార్చుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

¤ గ్యాస్ లీకేజీపై ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు

విశాఖలోని ఎల్జీ పాలిమర్స్ పరిశ్రమ నుంచి స్టైరీన్ గ్యాస్ లీకేజి దుర్ఘటనపై దర్యాప్తునకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉన్నతస్థాయి కమిటీని నియమించింది.

» కమిటీకి రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్‌ను ప్రభుత్వం ఛైర్మన్‌గా నియమించింది. - May -8

## ¤ విశాఖలో విషాదం

విశాఖపట్నంలోని ఆర్ఆర్ వెంకటాపురంలో ఉన్న ఎల్జీ పాలిమర్స్‌లో స్టైరీన్ వాయువు లీకై ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో 12 మంది ప్రాణాలు కోల్పోయారు. 348 మంది బాధితులు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వాయువు వ్యాపించిన పరిశ్రమ చుట్టుపక్కల మూడు కిలోమీటర్ల పరిధి వరకు జంతువులు, పక్షులూ మృత్యువాత పడ్డాయి. చెట్లు, మొక్కలు మాడిపోయాయి. కింగ్ జార్జి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ఏపీ సీఎం జగన్

పరామర్శించారు. ప్రమాదంలో మరణించిన వారికి రూ.కోటి పరిహారం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు రూ.10 లక్షలు ప్రకటించారు. **- May – 7**

**¤ ఏపీలో మత్స్యకార భరోసా పథకాన్ని ప్రారంభించిన సీఎం జగన్**

చేపల వేట నిషేధ సమయంలో మత్స్యకారులను ఆదుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వైఎస్సార్ మత్స్యకార భరోసా పథకాన్ని తీసుకొచ్చింది. దీన్ని

ఏపీ సీఎం జగన్ ప్రారంభించారు.

» ఈ పథకం ద్వారా మత్స్యకార కుటుంబానికి రూ.10వేలు చొప్పున బ్యాంకు ఖాతాల్లో జమచేస్తారు. రాష్ట్రంలోని లక్షకు పైగా మత్స్యకార కుటుంబాలకు ఆర్థికసాయం అందనుంది.

» వేట చేస్తూ మరణించిన మత్స్యకారుని కుటుంబానికి చెల్లించే నష్టపరిహారాన్ని రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు ప్రభుత్వం పెంచింది.

## ¤ రాయలసీమకు కృష్ణా జలాలు

రాయలసీమలోని నాలుగు జిల్లాల్లో కరవు నివారణకు ఏపీ ప్రభుత్వం రూ.6.829.15 కోట్లతో

అయిదు నీటి పథకాలు చేపట్టేందుకు ఆమోదం తెలిపింది. ఈ నిధులతో రాయలసీమ ఎత్తిపోతల పథకం, పోతిరెడ్డిపాడు, బనకచర్ల హెడ్‌రెగ్యులేటర్, కాలువల పనులు, గోరకల్లు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో అదనపు ఇన్‌ఫాల్ రెగ్యులేటర్ నిర్మాణం, గాలేరు-నగరి, ఎస్‌ఆర్‌బీసీ కాలువల ఆధునీకరణ పనులు చేపట్టనున్నారు. ఈ పథకాల ద్వారా శ్రీశైలం జలాశయం నుంచి రోజు ఆరు నుంచి ఎనిమిది టీఎంసీలు తరలించేందుకు అధికారులు ప్రణాళికలు రచించారు.

## ¤ జిల్లాకు ముగ్గురు సంయుక్త కలెక్టర్లు

ఏపీ ప్రభుత్వం జిల్లాల్లోని రెండు సంయుక్త కలెక్టర్ పోస్టుల్ని మూడుకి పెంచుతూ నిర్ణయం తీసుకుంది.

» జేసీ-1 పోస్టుని ఇకపై 'జాయింట్ కలెక్టర్, రైతు భరోసా, రెవెన్యూ'గా వ్యవహరిస్తారు. ఐఏఎస్ అధికారిని నియమిస్తారు. వ్యవసాయం, పౌరసరఫరాలు, మార్కెటింగ్, సహకారం, పశుసంవర్ధక, ఉద్యానం, మత్స్య, పట్టు పరిశ్రమలు, రెవెన్యూ, సర్వే, ప్రకృతి విపత్తుల నిర్వహణ, నీటి పారుదల, శాంతి భద్రతలు, ఎక్సైజ్, గనులు, ఇంధనం విభాగాలను పర్యవేక్షిస్తారు.

» కొత్తగా సృష్టించిన పోస్టుని 'జాయింట్ కలెక్టర్,

గ్రామ, వార్డు సచివాలయాలు, అభివృద్ధి'గా పిలుస్తారు. దీనికి ఐఏఎస్ అధికారినే నియమిస్తారు. గ్రామ, వార్డు సచివాలయాలు, వాలంటీర్లు, పంచాయతీరాజ్, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, పాఠశాల, సాంకేతిక, ఉన్నత విద్యలు, పురపాలన, పట్టణాభివృద్ధి, గృహనిర్మాణం, మీసేవ, ఆర్టీజీ, ఐటీ. ఇంధనం, నీటిపారుదల మినహా మిగిలిన ఇంజినీరింగ్ విభాగాలను ఈ అధికారికి కేటాయించారు.

» ప్రస్తుతం జేసీ-2గా వ్యవహరిస్తున్న పోస్టుని 'జాయింట్ కలెక్టర్, ఆసరా, అభివృద్ధి'గా పిలుస్తారు.

ఇది నాస్ కేడర్ పోస్టు. రాష్ట్ర సివిల్ సర్వీస్(ఎస్‌సీఎస్)కు చెందిన స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ లేదా ఆ హోదా కలిగిన అధికారితో సమాన వేతనం పొందుతున్న నాస్-ఎస్‌సీఎస్ అధికారిని నియమిస్తారు. గ్రామీణాభివృద్ధి (డీఆర్‌డీఏ, డ్వామా), మహిళా శిశు సంక్షేమం, బీసీ, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, మైనార్టీల సంక్షేమం, దేవాదాయ, నైపుణ్యాభివృద్ధి విభాగాలను ఈ అధికారి పర్యవేక్షిస్తారు. - May -6

## ¤ తెలుగు రాష్ట్రాల హైకోర్టుల న్యాయమూర్తుల ప్రమాణస్వీకారం

ఏపీ, తెలంగాణ హైకోర్టులకు నియమితులైన నలుగురు న్యాయమూర్తులు ప్రమాణస్వీకారం చేశారు.

» బొప్పూడి కృష్ణమోహన్, కంచిరెడ్డి సురేష్‌రెడ్డి, కన్నెగంటి లలితకుమారి (లలిత) ఏపీ హైకోర్టు న్యాయమూర్తులుగా.. ప్రధాన న్యాయమూర్తి(సీజే) జస్టిస్ జేకే మహేశ్వరి వారితో ప్రమాణం చేయించారు.

» బి.విజయ్‌సేన్‌రెడ్డిని తెలంగాణ హైకోర్టుకు న్యాయమూర్తిగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్

ఆర్.ఎస్.చౌహాన్ ఆయనతో ప్రమాణం చేయించారు.

» కొత్తగా నియమితులైన వారితో ఏపీ హైకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 21కి చేరగా.. కొత్త నియామకంతో తెలంగాణ హైకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 14కు చేరింది. - May - 2